

# హెల్ప్ లైన్ సెంటర్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**ఉద్యమ కెరటం, సిరిసిల్ల:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ గీత తదితరులు పాల్గొన్నారు.

# నేడు వధశాలలు నిర్వహించరాదు



**ఉద్యమ కెరటం, తాండూర్:** గాంధీ జయంతి అక్టోబర్ 2న వధశాలలు నిర్వహించకూడదని తాండూర్ ఎంపీడీఓ పి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో మేకలు, గొర్రెలు, ఎద్దులు వధ చేయవద్దని సూచించారు. మాంసపు వ్యాపారులు తమ దుకాణాలను మూసి ఉంచాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ఎవరైనా చికెన్ సెంటర్లు, మాంసపు దుకాణాల్లో విక్రయాలు జరిపితే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించాలని కోరారు.

# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## కలెక్టర్ పి ప్రావీణ్య



**ఉద్యమ కెరటం, సంగారెడ్డి:** విజయదశమి పర్వదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలు, సిరిసంపదలతో జీవించాలని కోరారు. ఈ విజయదశమి ప్రతిఒక్కరికి విజయాలు చేకూర్చాలని తెలిపారు. ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# ఎమ్మెల్యే దసరా శుభాకాంక్షలు



**ఉద్యమ కెరటం, పటాన్ చెరు:** పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు దసరా పండగ శుభ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. చెడు ఎంత దుర్మార్గమైన, ఎంత శక్తివంతమైన అంతిమ విజయం మంచినే వరిస్తుందని తెలిపారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో జీవించాలని కోరారు.

# ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్ లైన్ ఏర్పాటు



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కోసం హెల్ప్ లైన్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ లో సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కోసం సంప్రదించవచ్చని వివరించారు.

# ఉమ్రా యాత్రకు ఉర్దూ రిపోర్టర్ అబ్దుల్ గఫ్ఫర్

## సన్మానించిన జర్నలిస్టులు, నాయకులు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సియాసత్ ఉర్దూ రిపోర్టర్ అబ్దుల్ గఫ్ఫర్ ఉమ్రా వెళ్తున్న సంధర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి అయకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్సర్, సయ్యద్ నిసార్, ఎండీ అహ్మద్, సయ్యద్ జావిద్, మైనారిటీ నాయకులు ఎండీ సలీం , ఆబిద్ అలీ, షాహిద్ హుస్సేన్, సయ్యద్ ఉబెద్ అలీ, హాఫిజ్ జాఫర్, అజీం, అవున్ బిన్ అలీ, అజం అలీ, ఫయాజ్, సమీర్ , గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో..

ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సియసత్ ఉర్దూ రిపోర్టర్ అబ్దుల్ గఫ్ఫర్ ఉమ్రా వెళ్తున్న సంధర్భంగా బుధవారం ఆయనకు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం, యావత్ మానవాళి కోసం , భారతదేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ ,టియుడబ్ల్యూజే మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# కుంటాల అభివృద్ధి బాధ్యత నాదే

## కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కుంటాల తాజా మాజీ సర్పంచ్ ఎల్లుల అశోక్



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** కుంటాల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని కుంటాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎల్లుల అశోక్ తోపాటు దాదాపు 70 మంది గ్రామస్తులు బుధవారం ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కుంటాల తాజా మాజీ సర్పంచ్ ఎల్లుల అశోక్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలయ్యానని, కుంటాల గ్రామ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వద్ద సర్పంచ్ లకే గౌరవం లేదని, ప్రతిసారీ మమల్ని అవమానించారని అన్నారు. ఆయనకి చెప్పి మరి కాంగ్రెస్ పార్టీలో చేరానని, తాను ఎవరికి భయపడే వ్యక్తి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ను పార్టీ కండువ కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇప్పటివరకు ఒక లెక్క, ఇక్కడి నుంచి ఒక లెక్క అని తెలిపారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో జాదవ్ సుభాష్, కృష్ణ, పవర్ సందీప్, కిష్టయ్య, జింక నరేష్, రాథోడ్ ప్రకాష్, పోతన్న, బట్టు అనిల్, జింక రమణ, భూమేష్, పవలె గోవింద్, గొల్లపల్లి రాజేందర్, దావుల రవి, బోగి రాజేందర్, పి మహేష్, జింక మల్లేష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాయిడి రవి, ఆత్మ డైరెక్టర్లు స్వామి, కుంట శంకర్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, నాయకులు రమేష్, బానోత్ వసంత్ రావు, ఎండి సద్దాం, రఘునాథ్, పాల శంకర్, వసంత్ రావు, గట్టు అశోక్, కల్యాణ్, మౌలానా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమాతకు బోరంచు ప్రత్యేక పూజలు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** దేవీ నవరాత్రులను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలతో పాటు మావల, వాఘాపూర్, బట్టి సావర్గం, దుబ్బగూడలో ప్రతిష్టించిన దేవీ మండపాలను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. అమ్మవారి కృపకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటూ ఆనందమైన జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు.

# కలెక్టర్ శుభాకాంక్షలు



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశ వ్యాప్తంగా జరుపుకుంటు న్నారని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుంద న్నారు. దసరా పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# నవంబర్ 27న బతుకమ్మ చీరల పంపిణీ

## మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** నవంబర్ 27న బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగకు చీరలు ఇవ్వడం జరిగిందని, ఎమ్మెల్యే అనారోగ్యానికి గురి కావడంతో ఈ సంవత్సరం బతుకమ్మ చీరలు నవంబర్ 27తేదీ తర్వాత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ఆడపడుచులందరూ సహకరించాలని కోరారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలో దాదాపు 1లక్ష 50వేల ఓట్ల సంతకాల సేకరణ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రజకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ఉద్యమ కెరటం, సొనాల:** సొనాల మండల కేంద్రంలోని కోటాకే గ్రామం నుంచి పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తుల అరుణ్ వారికి కండువ కపిప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుల అరుణ్ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైనట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ఇలా ఎన్నో పథకాలు ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని అన్నారు. అందుకే పార్టీలోకి భారీ ఎత్తున కార్యకర్తలు చేరుతున్నారన్నారు. గజానంద్, రామేశ్వర్, నాగారావు, బాగోజి, కిషన్, రామ్ కిషన్, సందీప్, బాపురావు, దత్త, పాండురంగతో పాటు పలువురు పార్టీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గాజుల పోతన్న, కసిరే పోతన్న, రామయ్ రాము, బత్తుల రమేష్, చెట్లపెల్లి అనిల్, విజయ్ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పోశెట్టి, సోమన్న, సంతోష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# తులసీ వన మహోత్సవం

**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** మండలంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వెయ్యి తులసీ మొక్కలు నాటినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బెజ్జూర్ తహశీల్దార్ రామ్మోహన్ రావు హాజరై తులసీ మొక్కలు నాటారు. శ్రీ పద్మనాభ స్వామి అవతారమైన రంగనాయక స్వామికి తులసీ మొక్కలు అత్యంత ప్రీతికరమైనవని తహశీల్దార్ అన్నారు. తులసీ చెట్టులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ సనాతన ధర్మంలో ప్రతిఒక్కరి ఇంట్లో తులసీ మొక్క తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆధ్యాత్మికతతో ప్రశాంతత ఏర్పడుతుందని, భగవత్ పారాయణం, రామాయణం, మహాభారతం, ఇతిహాస పురాణాలను పఠనం చేస్తూ ఉండాలన్నారు. ప్రతిఒక్కరికి సనాతన ధర్మ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలిసేలా కృషి చేయాలని అన్నారు. వందల సంవత్సరాల అతి పురాతనమైన పద్మనాభస్వామి శ్రీ రంగనాయక స్వామి ఆలయం బెజ్జూర్ లో ఉండటం అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ కొంద్ర జగ్గా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్, బెజ్జూర్ మండల వాసులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా బుధవారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికలకు సంబంధించి సమాచారం, సందేహాలకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నం. 18004251939 కాల్ చేయవచ్చని వివరించారు.




# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సెంటర్, ఎంసీఎంసీను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రాజేశ్వర్, డీపీఆర్ఒ తిరుమలతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలకపాత్ర పోషించనుందన్నారు. గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియాలో ప్రచురితమయ్యే సమాచారం న్యాయపరంగా, నియమ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో పెయిడ్ న్యూస్ పై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా వేసిందన్నారు. పెయిడ్ న్యూస్‌ను గుర్తించేందుకు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రచార మాధ్యమాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను పాటించాలన్నారు. ఒకవేళ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మీడియా ద్వారా చెల్లింపు ఆధారంగా ప్రచారం చేయించినట్లుగా గుర్తిస్తే, ఆ ఖర్చు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కల్లో చేర్చబడుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.




# అనాధ వృద్ధులకు బట్టల పంపిణీ

ఉద్యమ కెరటం, గంభీరావుపేట: కేకే మహేందర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దసరా పండగ సందర్భంగా అనాధ వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అనాధ వృద్ధాశ్రమం లో బుధవారం వృద్ధులకు చీరలు, డ్రెస్సులు, బియ్యం, కిరాణా సామాగ్రి అందజేశారు. కేకే మహేందర్ రెడ్డి జనార్దన్ రెడ్డి అడ్వకేట్లు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు తమవంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వృద్ధుల్లో ఆనందం నింపడానికి వృద్ధాశ్రమానికి చేయూతనివ్వడం అభినందనీయమని నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కొనియాడారు.





